ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
7
హైదరాబాద్
నగర వార్తలు
బుధవారం 9 అక్టోబరు 2024

మంగళవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 31.6 కనిష్ఠం 23.9

ఘనంగా వేపకాయల బతుకమ్మ


బతుకమ్మలతో అడిషనల్ డీజీపీ షికా గోయల్, ఐపీఎస్ అధికారిణి స్వాతి లక్రా


సచివాలయం వద్ద

ప్రకృతిని ఆరాధిస్తూ తీరొక్క పూలతో మంగళవారం వేపకాయల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. గ్రేటర్ పరిధిలోని అన్ని డివిజన్లతో పాటు పోలీసు కార్యాలయాల్లోనూ బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో డీజీపీ జితేందర్, ఇతర మహిళా అధికారులు పాల్గొని ఆడి పాడారు. సెక్రటేరియట్, కూకట్‌పల్లిలో సందడిగా బతుకమ్మ వేడుకలు కొనసాగాయి.


కూకట్‌పల్లిలో..



కుల దైవానికి మొక్కి..
చోరీల వేటకు

- థార్ గ్యాంగ్‌ల ఆటకట్టు.. ఆరుగురి అరెస్ట్
- 2 కేజీల బంగారం, 10కేజీల వెండి, రూ.8.5లక్షల నగదు దోపిడీ
- సొత్తు రికవరీ కోసం రంగంలోకి ప్రత్యేక టీమ్‌లు
- వివరాలు వెల్లడించిన క్రైమ్స్ డీసీపీ


వివరాలు వెల్లడిస్తున్న క్రైమ్స్ డీసీపీ నరసింహ, చిత్రంలో అరెస్టయిన దొంగల ముఠా

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): శివారు ప్రాంతాల్లో తిష్టవేసి, ఖరీదైన ఇళ్లను రెక్కీ చేస్తూ అర్ధరాత్రి తర్వాత దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర థార్ గ్యాంగ్ ముఠా సభ్యుల ఆటకట్టించారు సైబరాబాద్ సీసీఎస్ పోలీసులు. ఆరుగురు నిందితులను అరెస్టు చేసి కటకటాల్లోకి నెట్టారు. చోరీలకు వెళ్లేముందు విజయవంతం చేయాలని ఈ గ్యాంగ్ కులదైవానికి మొక్కుతుంది. రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, మియాపూర్ ఏసీపీ, సీసీఎస్ ఏసీపీ శశాంక్‌రెడ్డిలతో కలిసి క్రైమ్స్ డీసీపీ నరసింహ డీసీపీ కార్యాలయంలో మీడియాకు వివరాలు వెల్లడించారు.

థార్ గ్యాంగ్‌లో ఓ ముఠానాయకుడిగా చెలామణి అవుతున్న కరణ్ మనోహర్‌బాబర్ తనతో పాటు.. పయార్‌సింగ్ బవులా, దెబ్రా బవులాతో సహా.. మరో ముగ్గురితో కలిసి హైదరాబాద్‌కు వచ్చాడు. ఆ గ్యాంగ్ వచ్చిన కొద్దిరోజులకే కడక్‌సింగ్ అనే మరో ముఠా నాయకుడు ఠాగూర్ ఎథియా, కుమాన్ ఎథియా, మరో ముగ్గురితో కలిసి నగరానికి వచ్చాడు. ఈ రెండు గ్యాంగులపై సైబరాబాద్, రాచకొండ, సంగారెడ్డి సహా.. మొత్తం 35 దొంగతనం కేసులు నమోదయ్యాయి. వాటిలో మియాపూర్, పేట్ బషీరాబాద్ పరిధిలో నమోదైన 10 కేసుల్లో తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు గుర్తించిన పోలీస్ ఉన్నతాధికారులు మాదాపూర్, బాలానగర్ సీసీఎస్ పోలీస్ టీమ్‌లను రంగంలోకి దింపారు. టెక్నికల్ ఎవిడెన్స్, ఇతర సాంకేతిక, సైంటిఫిక్

మిగతా 10వ పేజీలో..


'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనం

డిసెంబర్ వరకు..
96% మురుగు శుద్ధి చేస్తాం

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది డిసెంబర్ వరకు నగరంలో ఉత్పత్తవుతున్న మురుగులో 96 శాతాన్ని శుద్ధి చేస్తామని వాటర్‌బోర్డు అధికారులు ప్రకటించారు. '100శాతం ఇంకెప్పుడు?' అనే శీర్షికతో మురుగు శుద్ధికి సంబంధించిన వార్తను ఆంధ్రజ్యోతి మంగళవారం ప్రచురించింది. దీనికి వాటర్‌బోర్డు ఉన్నతాధికారులు స్పందించారు. 31 ఎస్టీపీలకు 20 ఎస్టీపీల పనులు ప్రారంభమయ్యాయని, అందులో ఇప్పటికే ఐదు ఎస్టీపీలు అందుబాటులోకి రాగా.. ఆరు ఎస్టీపీలు ట్రయల్ రన్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. మిగతా తొమ్మిది ఎస్టీపీల నిర్మాణ పనులు డిసెంబర్‌లోపు పూర్తి చేస్తామని, 20 ఎస్టీపీల ద్వారా 1106మిలియన్ లీటర్ల మురుగును శుద్ధి చేస్తామని వాటర్‌బోర్డు అధికారులు వివరించారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

సొంతిల్లు పోయింది..
శోకమే మిగిలింది

కలలగూడు కోల్పోయి తీవ్ర మానసిక వ్యథ

తలోదిక్కుకు కుటుంబీకులు ● ఉపశమనం కల్పించని 'పునరావాసం' ● మూసీ నిర్వాసితుల ఆవేదన

పుట్టి పెరిగిన ప్రాంతానికి, సొంత ఇంటికి దూరమైన మూసీ నిర్వాసితులు తీవ్ర మానసిక వ్యథను అనుభవిస్తున్నారు. కనీస సౌకర్యాలు లేని 'పునరావాసం' వారికి ఉపశమనం కలిగించకపోగా మరింత శోకాన్ని కలిగిస్తోంది. నిన్నటి వరకు ఒక్కటిగా మెలిగిన కుటుంబాలు తలోదిక్కు అయ్యాయన్న బాధ ఒకవైపు, బంధుమిత్రులు దూరమయ్యారన్న విచారం మరోవైపు, కట్టుకున్న కలల గూడు కోల్పోయామన్న దుఃఖం కలగలిసి శంకర్‌నగర్, మూసానగర్ బాధితులకు రోదనే మిగిలింది.

-హైదరాబాద్ సిటీ, అక్టోబరు8(ఆంధ్రజ్యోతి)

'నా పేరు మహ్మద్ ఖాసీం. మాది శంకర్‌నగర్. నేను ఆటో నడుపుతాను. దేశంలో ఎన్ని గలాటాలు అయినా, మా బస్తీలో మాత్రం ఇరుగుపొరుగు హిందూ, ముస్లిం కుటుంబాలన్నీ ఎంతో ఆత్మీయంగా ఉంటాయి. బతుకమ్మ పండుగకు మా ఇంటికి అప్పాలు వస్తే, రంజాన్‌కు షీర్‌ఖుర్మా వాళ్ళ ఇంటికి పోయేది. ఇకమీదట అలా ఇచ్చిపుచ్చుకొనే అవకాశం లేదు. కొన్నేళ్లుగా కలిసిమెలసి బతికిన మేమంతా దసరా, రంజాన్‌లకు కూడా కలవలేనంత దూరంగా తలోదారి చేరాం.'


శంకర్‌నగర్ బస్తీ(ఫైల్)

మూసీ అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా చాదర్‌ఘాట్‌లోని శంకర్‌నగర్, మూసానగర్‌కు చెందిన 150 నిర్వాసిత కుటుంబాలకు చంచల్‌గూడ, పిల్లిగుడిసెలు ప్రాంగణంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించింది ప్రభుత్వం. తప్పని పరిస్థితుల్లో వారంతా ఇప్పటికే పునరావాసాల్లోకి మారారు. అయితే, అసలు కష్టాలు తమకు ఇప్పుడే మొదలయ్యాయని బాధపడుతున్నారు నిర్వాసితులు. ఇంతకాలం సొంత ఇంటిలో హాయిగా బతికిన తమకు ఇప్పుడు గాలి, వెలుతురు సరిగ్గా లేని ఇళ్లు కేటాయించారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడు, ఎనిమిది, తొమ్మిది అంతస్తుల్లో నివాసం అంత సౌకర్యవంతంగా లేదని బాధపడుతున్నారు. తప్పని పరిస్థితిలో తలదాచుకోవడమేగానీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఎంతమాత్రం నివాస యోగ్యంగా లేవన్నది వారందరి అభిప్రాయం.

నీళ్ల ఇక్కట్లు..

ఇంత వరకు పిల్లిగుడిసెలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయంలో 141 కుటుంబాలు నివసిస్తుండగా, మూసీ నిర్వాసితుల రాకతో

మిగతా 10వ పేజీలో..



ఉత్తరప్రదేశ్‌కు చెందిన హరినాథ్ పాండే యాభై ఏళ్ల కిందట నగరానికి వచ్చాడు. దినసరి కూలీగా పనిచేస్తూ, కష్టార్జితంతో ముప్పై ఏళ్ల కిందట మూసానగర్‌లో 120 గజాల స్థలం కొని, ఇల్లు కట్టుకున్నాడు. ముగ్గురు కొడుకులు, కోడళ్లు, మనుమళ్లు, మనుమరాళ్లతో ఆనందంగా సాగుతోన్న హరినాథ్ జీవితంలో పెద్ద కుదుపు. మూసీ అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా వారిని ఇల్లు ఖాళీ చేయించారు. అంత పెద్ద కుటుంబానికి చంచల్‌గూడ, పిల్లిగుడిసెల్లో ఒకేఒక డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాటు కేటాయించారు. ఆ ఇరుకు గదుల్లో నాలుగు కుటుంబాలు ఉండలేక కొడుకులు ముగ్గురూ తలో దిక్కు పోయారు. ఈ వయసులో ఒంటరితనాన్ని భరించలేకపోతున్నామంటూ.. హరినాథ్ పాండే దంపతులు కన్నీటి పర్యంతమయ్యారు.

కోడలు కేసు పెట్టిందని
కుటుంబం ఆత్మహత్యాయత్నం

- చికిత్స పొందుతున్న భర్త, అత్తామామలు
- సికింద్రాబాద్‌లోని ఓ త్రీస్టార్ హోటల్‌లో ఘటన

రాంగోపాల్‌పేట్/హైదరాబాద్ సిటీ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): కోడలు వరకట్నం వేధింపుల కేసు పెట్టి వేధిస్తోందని, మనస్తాపానికి గురైన అత్తామామలు కుమారుడితో సహా.. ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటన సికింద్రాబాద్ మహంకాళి పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సంగారెడ్డికి చెందిన భావనారాయణ (52), భార్య పద్మావతి (47), కుమారుడు తోట సుజన్ (23)లతో నాగోల్‌లో స్థిరపడ్డారు. కొత్తగూడెం చుంచుపల్లికి చెందిన యువతి కావ్యశ్రీతో సుజన్‌కు 2014 ఫిబ్రవరిలో వివాహమైంది. కాగా.. కావ్య ఇటీవల పుట్టింటికి వెళ్లింది. తనను అత్తామామలు, భర్త కట్నం కోసం వేధిస్తున్నారని చుంచుపల్లి పోలీస్‌స్టేషనలో కేసు పెట్టింది. దాంతో అక్కడి పోలీసులు కేసు నమోదు చేసి, స్టేషన్‌కు వచ్చి కలవాలని భావనారాయణకు సమాచారం ఇచ్చారు. దాంతో మనస్తాపానికి గురైన కుటుంబసభ్యులు.. కేసు విషయమై చుంచుపల్లి పోలీస్‌స్టేషన్‌కు వెళుతున్నామని సమీప బంధువులకు సమాచారం ఇచ్చి సికింద్రాబాద్‌లోని ఓ త్రీస్టార్ హోటల్‌కు అక్టోబర్-5న వచ్చారు. ఇదిలా ఉండగా.. మంగళవారం ఉదయం హోటల్ సిబ్బంది గదిని శుభ్రం చేయడానికి రూమ్ బెల్ కొట్టగా లోపల నుంచి ఎలాంటి స్పందనా రాకపోవడంతో అనుమానం వచ్చింది. దాంతో హోటల్ ప్రతినిధులు మారుతాళం చెవితో గదిని తెరిచి చూడగా భావనారాయణ, పద్మావతి, సుజన్‌లు అచేతనంగా, అపస్మారక స్థితిలో పడి ఉన్నారు. వెంటనే వారు మహంకాళి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వారిని స్థానికంగా ఉన్న యశోద ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందించిన అనంతరం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మహంకాళి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. హోటల్ గదిలో 30 మత్తు మాత్రల కవర్లు, 6 ఇన్సులిన్ సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మత్తు మాత్రలను జ్యూస్‌లో కలిపి తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

బ్లాక్ మ్యాజిక్ పేరుతో
మోసం చేస్తున్న బాబా అరెస్టు

చేతబడి చేసి అత్తామామలను అంతమొందించాలని ఆశ్రయించిన మహిళ


బాబా ఖలీమ్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): బ్లాక్ మ్యాజిక్ పేరుతో మోసాలకు పాల్పడుతూ.. రూ. లక్షల్లో కొల్లగొడుతున్న నకిలీ బాబా ఆటకట్టించారు సౌత్‌ఈస్టు టాస్క్‌ఫోర్స్ జోన్ పోలీసులు. బహదూర్‌పురాకు చెందిన మాజీ రౌడీషీటర్ మహ్మద్ ఖలీమ్ అలియాస్ ఖలీ వాల్ పెయింటింగ్ వర్క్ చేసేవాడు. సులభంగా డబ్బులు సంపాదనకు బ్లాక్ మ్యాజిక్ పేరుతో మోసాలకు తెరతీశాడు. ఈ క్రమంలో నజియా అనే మహిళ బాబా ఖలీని ఆశ్రయించింది. చేతబడి చేసి తన అత్తామామలను అంతమొందించాలని కోరింది. అందుకు అంగీకరించిన బాబా.. కుంకుమ, పసుపు, అగర్బత్తీలు, గోధుమపిండి తదితర వస్తువులతో చేతబడి చేస్తున్నట్లు చూపించాడు. అయితే నజియా చేతబడి చేయిస్తున్నట్లు తెలుసుకున్న బాధితులు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. దాంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు, బండ్లగూడ పోలీసులతో కలిసి చేతబడి చేస్తున్న సమయంలో నిందితుడు ఖలీతో పాటు.. నజియాను అదుపులోకి తీసుకున్నారు. బండ్లగూడ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుంతలు పూడ్చండి..
చెత్త తొలగించండి

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): నగరంలో రోడ్ల పక్కన చెత్త కుప్పలు లేకుండా చూడాలని, ఇంటింటి చెత్త సేకరణను పర్యవేక్షించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి అధికారులకు సూచించారు.


క్షేత్రస్థాయిలో వివరాలు అడిగి తెలుసుకుంటున్న కమిషనర్

మంగళవారం చార్మినార్ జోన్ పరిధిలోని అత్తాపూర్, రాజేంద్రనగర్, ఆరాంఘర్, మీరాలంట్యాంక్, బహదూర్‌పుర ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించి రహదారులు, పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని, నిర్మాణ రంగ వ్యర్థాల కుప్పలు పేరుకుపోకుండా ప్రత్యేక

మిగతా 10వ పేజీలో..

ఊరెళ్లే దారేదీ..?

- నామమాత్రంగా ప్రత్యేక రైళ్లు
- అవస్థలు పడుతున్న దూరప్రాంత ప్రయాణికులు
- రైలు సర్వీస్‌లను పెంచాలంటూ విజ్ఞప్తులు


తెలంగాణ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కేందుకు ప్రయాణికుల పాట్లు

'పండుగొస్తుంది.. దూర ప్రాంతంలో ఉన్న ఊళ్లకు వెళ్లాలి.. ప్రత్యేక రైలు సర్వీసుల ఏర్పాటు అంతంత మాత్రంగానే ఉండడంతో టికెట్లు దొరకక తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోంది.. ప్రస్తుత రైళ్లకు అయినా అదనపు బోగీలను ఏర్పాటు చేయకపోవడంతో ఊరెలా వెళ్లాలి'.. అంటూ ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు.

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): దసరా, సద్దుల బతుకమ్మ పండుగల నేపథ్యంలో ఇటు తెలంగాణ జిల్లాలకు, అటు ఆంధ్రా ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ కిటికిటలాడుతోంది. ఒకవైపు పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు కావడంతో నగరం నుంచి సొంతూళ్లకు వెళ్లే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. రెగ్యులర్‌గా వెళ్లే రైళ్లలో సీట్లు దొరకక, నిలుచుని వెళ్దామన్నా ఆ స్థలంలోనూ ఇరుకైన అవస్థలు పడాల్సి వస్తుంది... ఆ చిన్న స్థలంలో సైతం స్థలం లేక కిక్కిరిసి ప్రయాణించాల్సి వస్తోందని కాగజ్‌నగర్, ఖమ్మం, విజయవాడ, వైజాగ్, రాయలసీమ వంటి దూర ప్రాంతవాసులు తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులతో వెళ్లలేక మరోరైలు కోసం పడిగాపులు కాయాల్సి వస్తోందన్నారు. గత ఏడాది మాదిరిగా ఎక్కువ సంఖ్యలో ప్రత్యేక రైలు సర్వీసులను నడిపించాలని, ప్రస్తుతమున్న రెగ్యులర్ రైళ్లకు అదనపు బోగీలను ఏర్పాటు చేసి ప్రయాణికుల అవస్థలు తీర్చాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

150 రైల్వేస్టేషన్లలో
'నవరాత్రి వ్రత' స్పెషల్ థాలీ

దసరా నవరాత్రులను పురస్కరించుకొని రైళ్లలో ప్రయాణించే ప్రయాణికులకు భారతీయ రైల్వే 'నవరాత్రి వ్రత' స్పెషల్ థాలీని అందిస్తోంది. దేశవ్యాప్తంగా 150 రైల్వే స్టేషన్లలో ఈ సదుపాయం అందుబాటులో ఉండగా, తెలుగు రాష్ట్రాల్లోని సికింద్రాబాద్, హైదరాబాద్, తిరుపతి స్టేషన్లలో నవరాత్రి స్పెషల్ థాలీ లభిస్తుందని దక్షిణమధ్యరైల్వే సీపీఆర్‌ఓ శ్రీధర్ పేర్కొన్నారు. ఐఆర్‌సీటీసీ యాప్‌లో ప్రయాణికులు తమ పీఎన్‌ఆర్ నంబర్‌ను నమోదు చేసి, నవరాత్రి స్పెషల్ థాలీని సులభంగా బుక్ చేసుకోవచ్చన్నారు.

సైబర్ నేరగాళ్లు కాజేసిన
డబ్బు రికవరీ

10

"DAAVUDI" SONG HAS BEEN ADDED IN THEATERS WATCH @ENJOY

విజయవంతమైన 2వ వారం

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.15,10.00
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,11.30,1.10,1.30,4.20,5.15,7.30,10.20,10.40 4DX: 2.20,8.10
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.05,10.20,12.25,12.50,3.50,4.10,6.50,7.10,10.30,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,11.15,2.50,6.25,7.25,10.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.00,10.05,12.35,1.00,1.40,3.30,4.10,7.05,7.25,7.45,10.40,11.00,11.20 4DX: 9.50,7.10
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 9.35,12.15,3.50,7.25,11.00
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 9.30,10.20,1.05,4.25,4.45,7.10,7.25,10.40,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 9.45,10.15,12.45,1.20,4.10,4.55,7.10,7.35,10.45,11.10
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 9.25,12.40,1.00,4.15,7.05,10.40,11.00
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 9.35,1.10,2.25,3.25,4.30,7.00,7.25,11.00 4DX: 9.40,10.00
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 9.10,12.45,7.15,7.25,4.35,10.40,11.00
PVR ప్రెస్టేన్ మాల్ - గచ్చిబౌలి 9.00,12.35,4.15,7.05,7.25,10.40
PVR అట్రియం - గచ్చిబౌలి 10.05,12.15,1.40,3.50,4.20,7.45,10.35,11.20
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి

INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.45,11.45,2.20,5.55,6.55,9.30
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.45,11.15,12.15,2.20,2.50,3.50,5.55,6.25,7.25,9.30,10.00,11.00
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.15,12.05,2.50,3.40,6.25,7.15,10.00,10.50
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.55,11.45,2.20,3.20,5.55,6.55,9.30,10.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 9.30,12.45,1.15,4.10,7.35,11.00,11.20
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,9.30,12.55,4.20,7.45,10.35,11.10
మంత్రామాల్ - అత్తాపూర్ 9.30,12.45,4.10,7.35,11.00
సుధా - శాలిబండ 9.50,1.05,4.30,7.55,11.20
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 9.30,10.00,12.45,1.15,4.50,7.35,7.55,11.00,11.20
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 9.45,12.30,3.45,7.10,7.25,10.40
ఏషియన్ సినీమాక్స్ - ఆర్.సి.పురం 10.05,1.25,4.30,7.00,7.30,10.45
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.00,1.25,4.25,7.10,10.35
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.05,1.25,4.00,4.30,7.30,10.45
ఏషియన్ రాధిక - కాప్రా 10.15,1.00,4.15,7.30,10.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.15,1.00,4.15,7.30,10.30

మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.30,1.00,4.10,7.00,7.40,11.10
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 9.30,1.00,4.10,7.10,7.40,11.10
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 9.30,1.00,4.10,7.10,7.40,11.10
సినీటౌన్ - మియాపూర్ 10.00,12.00,3.30,7.00,10.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,12.30,2.30,6.00,9.30,10.30
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.20,12.45,4.10,7.35,11.00
మూవీటైమ్ - అమీర్‌పేట 9.00,10.30,12.15,3.30,6.45,10.00
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 8.00,9.00,11.00,12.00,3.30,6.45,10.00
స్కైమాల్ - సనత్‌నగర్ 10.00,1.00,4.30,7.00,10.30
టివోలి - సికింద్రాబాద్ 9.00,12.20,3.50,7.20,10.50
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.40,4.00,7.25,9.20,10.50
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
షా షహెన్‌షా - చింతల్ 11.15,2.15,6.15,9.30
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,11.00,12.00,1.00,3.30,4.30,6.00,7.00,8.00,9.30,10.30,11.00
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.05,1.15,1.25,4.30,7.30,10.45

హైదరాబాద్ వర్షన్ (Hindi version)
కార్తికేయ సినిమాస్ - కాచిగూడ 6.30,10.15
రామకృష్ణ 70 - ఆబిడ్స్ 11.15,2.30,6.00,9.15
ఏషియన్ సినీప్లెక్స్ 3.00pm
సినీపోలిస్ - మంజీరామాల్ 11.00,2.30,6.00,9.30
పివిఆర్ - ముసారాంబాగ్ 4.20pm
ఐనాక్స్ నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.40,6.10
ఎం.పి.మాల్ - కాచిగూడ 3.20,10.30
మంత్రామాల్ - అత్తాపూర్ 9.45,1.00,4.25,7.50,11.15
సుధా 9.45,1.00,4.25,7.50,11.15
మూవీటైమ్ - అమీర్‌పేట 4.00pm
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 4.30pm

"DAAVUDI" SONG HAS BEEN ADDED IN THEATERS WATCH @ENJOY

విజయవంతమైన 2వ వారం


MASS JATHARA



వరంగల్ | నిజామాబాద్ | ఆదిలాబాద్ | ఖమ్మం | మహబూబ్‌నగర్ | మెదక్ | కరీంనగర్ | నల్గొండ | రంగారెడ్డి | రాయచూర్

విజయదశమి శుభాకాంక్షలతో

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి
మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
టివోలి - సికింద్రాబాద్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ప్రెస్టేన్ మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంబిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

రామ్ 70 ఎ/సి - వరంగల్
శ్రీదేవి - హన్మకొండ
కృష్ణ క.మం - జనగాం
సాయిరాం - ఖమ్మం
సాయికృష్ణ - కరీంనగర్
SVC ప్రతిమ - కరీంనగర్
ఎస్ఆర్ శ్రీనివాస - మంథని
శ్రీరామ్ శ్రీనివాస - సుల్తానాబాద్
నటరాజ్ 70 - నిజామాబాద్
గీత - నిజామాబాద్
వేణు - నిజామాబాద్
సినిమాస్ - ఆర్మూర్
జెమిని - మంచిర్యాల
మల్టిప్లెక్స్ - గద్వాల్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
పరమేశ్వరి - షాద్‌నగర్
హరిహర - జమ్మికుంట
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
భువనేశ్వరి 70 - విజా
సీతారామ 70 - ఇల్లందు
వెంకటేశ్వర - మిర్యాలగూడ
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
శాంతమహల్ - తాండూర్
వెంకటేశ్వర 70 - కోదాడ
విష్ణురాం సినిమాస్ - కోదాడ

విజయదశమి శుభాకాంక్షలతో

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ (మల్టిప్లెక్స్) కాంప్లెక్స్ - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
షా షహెన్‌షా - చింతల్
టివోలి - సికింద్రాబాద్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
ఎంబిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR ప్రెస్టేన్ మాల్ - గచ్చిబౌలి
సినీటౌన్ - మియాపూర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఎస్పై నోమ్ - మల్లాపూర్
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
మూవీటైమ్ - అమీర్‌పేట
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ
స్కైమాల్ - సనత్‌నగర్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
మూవీమ్యాక్స్ - మౌలాలి
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
జె.పి.సినిమాస్ - చందానగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల


విజయదశమి శుభాకాంక్షలతో

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

GLOBAL CINEMAS RELEASE



ADVANCE BOOKINGS ARE NOW OPEN

మల్లేపల్లి చౌరస్తాలో ఆక్రమణల తొలగింపు



ఆక్రమణలను తొలగిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

మంగళ్‌హాట్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): మల్లేపల్లి ఎక్స్ రోడ్ ప్రాంతంలో రోడ్డు విస్తరణలో భాగంగా జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించేందుకు రోడ్డుకి ఇరువైపులా ఉన్న షాపులకు సంబంధించిన కట్టడాలను మంగళవారం ఉదయం జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు నేలమట్టం చేశారు. ఆసిఫ్‌నగర్ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



కార్యక్రమంలో పాల్గొన్న కేఎల్‌హెచ్ ప్రతినిధులు, అతిథులు

ముగిసిన కేఎల్‌హెచ్ హైదరాబాద్ అవిన్య ఫెస్ట్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): కేఎల్‌హెచ్ హైదరాబాద్ అజీజ్ నగర్ క్యాంపస్‌లో నిర్వహిస్తున్న వార్షిక టెక్నో-కల్చరల్ ఫెస్ట్ అవిన్య 2024 మంగళవారం ముగిసింది. విద్యార్థులు, ఆవిష్కర్తలు, కళాకారులను ఒకచోటకు చేర్చడంతో పాటు సాంకేతికత, సంస్కృతిని కలిపే రెండు రోజుల కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ఐక్యూ, క్విజ్, డేటా ఆల్కెమీ, స్కావెంజర్ హంట్, చాట్బర్ బాట్ వంటి పోటీలతో మొదటి రోజు కార్యక్రమాలు నిర్వహిస్తే, రెండవ రోజు నృత్యం, సంగీతం, డీజే నైట్‌తో సాంస్కృతిక కార్నివాల్‌గా క్యాంపస్‌ను మార్చారు. ఈ వేడుకలకు నటులు షఫీ, కిరణ్ అబ్బవరం, గౌతమ్ తదితరులు హాజరయ్యారు. బాచుపల్లి క్యాంపస్‌లో కొత్త విద్యా సంవత్సరాన్ని నోవస్ పేరిట ప్రారంభించామని.. ఆ వేడుకలలో నటుడు నారా రోహిత్, అక్షర్ బృందంతో పాటు 'కమిటీ కుర్రోళ్లు' చిత్ర బృందం హాజరైందని కేఎల్ ప్రతినిధులు వెల్లడించారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ, అజీజ్ నగర్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రామకృష్ణ, బాచుపల్లి క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌పై దాడికి యత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): వరంగల్ అర్బన్ తహసీల్దార్ ఇక్బాల్‌పై దాడికి యత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ (టీజీటీఏ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్, సెక్రటరీ జనరల్ పూల్‌సింగ్ చౌహాన్ డిమాండ్ చేశారు. స్థానిక బతుకమ్మ ఆటస్థలాన్ని పరిశీలించేందుకు తహసీల్దార్ వెళ్తే.. విషయాన్ని స్థానిక నాయకులు పక్కదారి పట్టించి ప్రజలను రెచ్చగొట్టి ఆయనపై దాడికి యత్నించారని మండిపడ్డారు. విధి నిర్వహణలో ఉన్న తహసీల్దార్‌పై దురుసుగా ప్రవర్తించిన వారిపై కేసు నమోదు చేయాలని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు ఓ ప్రకటనలో కోరారు.

బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గాపూజ



దుర్గామాతకు పూజలు చేస్తున్న దృశ్యం

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): సోదర భావం, స్నేహభావం, సహకారం పెంపొందించే లక్ష్యంతో బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గాపూజా మహోత్సవాలు మంగళవారం బంజారాహిల్స్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ప్రారంభమయ్యాయి. ఈ నెల 13 వరకు ఈ ఫెస్ట్ నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంజిత్‌పాల్ తెలిపారు. ఇవి తమ అసోసియేషన్ చేస్తున్న 51వ వార్షిక వేడుకలన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో బెంగాలీలు, ఇతర వర్గాల మధ్య స్నేహభావాన్ని పెంపొందించడమే లక్ష్యమన్నారు. ప్రతిరోజూ సాయంత్రం ఏడు గంటల నుంచి కోల్‌కతా, ముంబై, ఢిల్లీకి చెందిన కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

మోచీ కాలనీలో డిజిటల్ కార్డు వివరాల నమోదు

మదీన, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): రమ్నాస్‌పురా డివిజన్ పరిధిలోని మోచీ కాలనీలో మంగళవారం డిజిటల్‌కార్డు వివరాలను సేకరించారు. కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేశారు. కాగా, రేషన్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డుతో పాటు ప్రభుత్వం ప్రవేశపెట్టే ఏ సంక్షేమ పథకానికైనా భవిష్యత్తులో ఈ డిజిటల్ కార్డు ప్రామాణికం కానుంది.



సీపీఐ హైదరాబాద్ జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఏఐటీయూసీ కార్యాలయం నుంచి నిలోఫర్ కేఫ్ గ్రౌండ్స్ వరకు బతుకమ్మలతో ర్యాలీ నిర్వహించి ఆడిపాడారు.

తమిళనాడు విద్యార్థుల సందర్శన

రాజేంద్రనగర్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): తమిళనాడులోని వెల్లూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(వీఐటీ)లో బీఎస్సీ అగ్రికల్చర్ చదువుతున్న 120 మంది విద్యార్థులు రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన సంస్థలతో పాటు పటాన్‌చెరువులోని ఇక్రిశాట్, సంతోష్‌నగర్‌లోని క్రీడా సంస్థలను సందర్శించారు. విద్య, పరిశోధన తదితర అంశాల గురించి తెలుసుకున్నారు.

శివాలయానికి వెళ్లేందుకు దారి ఏర్పాటు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

రాజేంద్రనగర్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీ ప్రహరీ గోడను ఆనుకుని ఉన్న పురాతన శివాలయానికి వెళ్లడానికి ఉన్న దారిని రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల అధికారులు మూసివేయడంతో మంగళవారం బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రశాంత్, వెజిటేబుల్ రీసెర్చ్ స్టేషన్ హెడ్ డాక్టర్ అనితలకు వినతి పత్రం అందజేశారు. కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, నాయకులు బొక్క బాల్‌రెడ్డి, జోగి రవి, పి.మల్లేశ్ యాదవ్, జి.బాబురావు, విజయ్, బాబురావు, సత్యనారాయణ, పాండు యాదవ్, ఎన్ను శంకర్, శివ, రాజు పాల్గొన్నారు.



బాబుల్‌రెడ్డినగర్‌లో దుర్గామాతకు దర్శించుకున్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి తదితరులు



అమ్మవారి మండపంలో గోషామహల్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఆర్‌వీ మహేందర్‌కుమార్, ఉద్యమకారులు రమేశ్ గుప్తా, యాదగిరి



పటేల్‌నగర్‌లో అమ్మవారికి పూజలు చేస్తున్న మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర తదితరులు

దుర్గమ్మకు ఘన పూజలు

దసరా శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాల్లో మంగళవారం మహిళలు, చిన్నారులు పూజలు చేశారు. ప్రజాప్రతినిధులు, పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు అమ్మవారి మండపాలను సందర్శించి పూజలు నిర్వహించారు.

- అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం



కరెన్సీ నోట్ల అలంకరణలో ముక్కెర బస్తీ నల్లపోచమ్మ అమ్మవారు



లాల్‌దర్వాజ సింహవాహిని మహాకాళి అమ్మవారిని దర్శించుకున్న బీజేపీ నాయకుడు చీకోటి ప్రవీణ్



బుద్వేల్ రైల్వేస్టేషన్ బస్తీ కమ్యూనిటీహాల్‌లో దుర్గామాతకు పూజలు చేసిన బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, ఆ పార్టీ సీనియర్ నేత ఎన్.జగన్



మోచీ సంఘం కమ్యూనిటీహాల్ గ్రౌండ్‌లో దుర్గామాత పూజల్లో పాల్గొన్న జీహెచ్ఎంసీ నోడల్ అధికారి అరుణ, మజ్లిస్ పార్టీ వార్డు మెంబర్ అహ్మద్, బస్తీ సామాజిక కార్యకర్త పి.రమేశ్



లాల్‌దర్వాజ సింహవాహిని మహాకాళి ఆలయం ఆధ్వర్యంలో నిర్వహించిన మాతా విశాల్ జాగరణలో అమ్మవారికి హారతి ఇస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ సి.రాజేందర్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి బి.మారుతీయాదవ్ దంపతులు

రాజేంద్రనగర్ నా పుట్టినిల్లు: ఎమ్మెల్యే సబిత



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

రాజేంద్రనగర్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్ నియోజకవర్గం తన పుట్టినిల్లు వంటిదని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి అన్నారు. మైలార్‌దేవుపల్లి డివిజన్ బాబుల్‌రెడ్డినగర్‌లో నవదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రాంత ప్రజలు ఇంద్రారెడ్డిని ఎంతగానో ఆదరించారని, తనను కూడా అక్కున చేర్చుకుని అండగా నిలబడ్డారని గుర్తుచేశారు. రాబోయే రోజులలో తన కుమారుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలిచి దీవించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేశ్, వార్డు కమిటీ మాజీ సభ్యుడు సోమ శ్రీనివాస్ గుప్తా, నాయకులు డి.రమేశ్ ముదిరాజ్, నోముల రాము యాదవ్, అక్కెం రాఘవేందర్ యాదవ్, బండ రాజేశ్ యాదవ్, కార్తీక్ ముదిరాజ్, అరుణ్ ముదిరాజ్, సురేశ్ ముదిరాజ్, మైసిరెడ్డి, గంజి రాజు, కొంపల్లి జగదీశ్, ఈశ్వరయ్య, సంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, మల్లేశ్, శివ, రామక్రిష్ణ పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మేయర్ విజయలక్ష్మి

అఫ్జల్‌గంజ్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కార్యాలయంలో మంగళవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెస్ఎంయూ, ఐఎన్‌టీయూసీల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, విజయారెడ్డి, మాజీ ఎంపీ వి.హన్మంతరావు, విజయ్‌కుమార్ యాదవ్, ఐఎన్‌టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్, నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ మహిళా ఉద్యోగులతో కలిసి వారు బతుకమ్మ ఆడారు.

చీరల పంపిణీ..



కార్మికులకు చీరలు అందజేస్తున్న మిత్ర కృష్ణ

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కార్వాన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మిత్ర కృష్ణ మంగళవారం తన కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో కంటే ఈసారి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

'వారసత్వ భవనాలను కూల్చడం దుర్మార్గం'

బర్కత్‌పుర, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి పేరిట వారణాసిలోని గాంధీ సామాజిక సేవా సంస్థ, అఖిల భారత సర్వ సేవా సంఘ్‌కు చెందిన 12 వారసత్వ భవనాలను కూల్చివేయడం దుర్మార్గమని అఖిల భారత సర్వసేవా సంఘ్ మేనేజింగ్ ట్రస్టీ షేక్ హుస్సేన్ అన్నారు. మోదీ ప్రభుత్వం గాంధీ వారసత్వాన్ని ధ్వంసం చేయడం అప్రజాస్వామికమన్నారు. ఈ కూల్చివేతలను నిరసిస్తూ మంగళవారం తెలంగాణ సర్వోదయ మండలి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన తెలుపుతూ మౌన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవనాలను వెంటనే పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మాజీ ఎంపీ అజీజ్‌పాషా, సర్వోదయ మండలి అధ్యక్షుడు ఆర్.శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శి గిరిప్రసాద్, కార్యదర్శులు రామ్మోహన్, రూప్‌సింగ్, ఉపాధ్యక్షులు కె.చందు, కోశాధికారి గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జలమండలి కార్యాలయం వద్ద కాంట్రాక్టర్ల నిరసన

అఫ్జల్‌గంజ్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): జలమండలిలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్యువల్ మెయింటెనెన్స్ సెక్షన్ టెండర్‌కు రెండు సంవత్సరాల కాలపరిమితిని తక్షణమే నిలిపివేయాలని తెలంగాణ కాంట్రాక్టర్ అసోసియేషన్ జేఏసీ మీడియా సెక్రటరీ పోల్కం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన కాంట్రాక్టర్లతో కలిసి జలమండలి ఎండీ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలలో లేని కొత్త విధానాన్ని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ఈ రెండు సంవత్సరాల పీరియడ్‌ను పొడిగించకుండా తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు ఇర్ఫాన్, ఇమ్రాన్, ముస్తఫా, మహ్మద్ రషీద్, వీరేందర్, జనార్ధన్, సయ్యద్ వాజియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మూసీ నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకుంటుంది

అఫ్జల్‌గంజ్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): మూసీ నది పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించి వారిని అన్నివిధాలా ఆదుకుంటుందని గోషామహల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కె.మురళీధర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడారు. భవిష్యత్ తరాలకు మంచి కోసమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసీ సుందరీకరణ కోసం నడుం బిగించారన్నారు.

హరియాణాలో గెలుపుతో బీజేపీ విజయోత్సవాలు



బీజేపీ కార్యాలయం వద్ద స్వీట్లు పంచుతున్న బీజేపీ నాయకులు



మామిడిపల్లిలో పేరమోని నరేష్‌యాదవ్ ఆధ్వర్యంలో..

అఫ్జల్‌గంజ్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): హరియాణాలో బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధించడంతో మంగళవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, ప్రేమ్‌సింగ్ రాథోడ్, కార్యాలయ ఇన్‌చార్జి డి.గోపాల్‌జీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.

మామిడిపల్లిలో..

బడంగ్‌పేట్ కార్పొరేషన్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పేరమోని నరేష్‌యాదవ్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. మొహమ్మద్‌నయీం, గణేష్‌గౌడ్, రంగనాథ్, పద్మారావు, యాదగిరి, పురుషోత్తం, అర్జున్, సదానందం, సుభాష్, రవి పాల్గొన్నారు.

దారుల్ షిఫా చౌరస్తాలో..

చార్మినార్ నియోజకవర్గం దారుల్ షిఫా చౌరస్తాలో గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు పాండుయాదవ్, బీజేపీ మైనారిటీ మోర్చా మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి మీర్ ఫిరసత్ అలీ బాకరి ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు.

మాజీ వార్డు సభ్యుడు సతీష్‌కుమార్ మృతి



నివాళులర్పించిన ఎమ్మెల్యే

నార్సింగ్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): మాజీ వార్డు సభ్యుడు, దళిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండడ సతీష్‌కుమార్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ గంగని హరికృష్ణ, మల్లేశ్‌ముదిరాజ్, రాందాస్‌ముదిరాజ్, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, సాగర్‌గౌడ్ ఆయన మృతదేహానికి నివాళులర్పించారు.

భార్యను కొట్టి చంపిన భర్త

నార్సింగ్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): గండిపేట మండలం హైదర్షాకోట్ గ్రామంలో తెల్లవారు జామున భార్యను భర్త హత్యచేసిన ఘటన చోటుచేసుకుంది. మహబూబ్‌నగర్‌కు చెందిన శ్రీనివాస్ తన భార్య కృష్ణవేణి(32)తో కలిసి హైదర్షాకోట్‌లో నివాసం ఉంటూ టెంట్‌హౌస్ నడుపుతున్నాడు. సోమవారం ఉదయం ఇద్దరు కూతుళ్లు, కొడుకుతో కలిసి నార్సింగ్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన ఇతను తన భార్యను సుత్తితో కొట్టి చంపానని చెప్పాడు. క్లూస్‌టీమ్‌తో కలిసి ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని ప్రాథమిక విచారణ అనంతరం ఉస్మానియా మార్చురీకి తరలించారు. భార్య భర్తలు తరచుగా గొడవ పడేవారని, అందుకే తను భార్యను చంపి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు 6 ఎంఎంటీఎస్ రైళ్లు రద్దు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బుధవారం 6 ఎంఎంటీఎస్ రైళ్లను రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. రద్దయిన వాటిలో సికింద్రాబాద్-ఫలక్‌నుమా మార్గంలో 2, మేడ్చల్-హైదరాబాద్ మార్గంలో 2, మేడ్చల్-సికింద్రాబాద్ మార్గంలో 2 ఎంఎంటీఎస్ సర్వీసులు ఉన్నట్లు సీపీఆర్‌ఓ శ్రీధర్ తెలిపారు.

మార్పులకు అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకోవాలి

- ఎస్‌పీఎస్‌యూ వీసీ డాక్టర్ పృథ్వీయాదవ్
- హైదరాబాద్‌లో ప్రాంతీయ కార్యాలయం ప్రారంభం



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్‌పీఎస్‌యూ వీసీ పృథ్వీయాదవ్, అడ్మిషన్స్ డైరెక్టర్ సంజీవ్ తదితరులు

బంజారాహిల్స్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ వ్యాప్తంగా విద్యావ్యవస్థలో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయని, ఈ మార్పులకు అనుగుణంగా కోర్సుల ఎంపిక ఉండాలని సర్ పదంపత్ సింఘానియా విశ్వ విద్యాలయం(ఎస్‌పీఎస్‌యూ) ఉపకులపతి డాక్టర్ పృథ్వీయాదవ్ అన్నారు. పరిస్థితులకు అనుగుణంగా సరైన కోర్సులను ఎంచుకున్న విద్యార్థులకే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. రాజస్థాన్‌లోని ఉదయపూర్‌కు చెందిన సర్ పదంపత్ సింఘానియా యూనివర్సిటీ, అమీర్‌పేట్‌లోని ఎంపీఎం మాల్‌లో ఏర్పాటు చేసిన సౌత్ ఇండియా ప్రాంతీయ కార్యాలయాన్ని అడ్మిషన్స్ డైరెక్టర్ సంజీవ్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌పీఎస్ యూనివర్సిటీ ప్రత్యేకతలను వివరిస్తూ.. టెన్త్, ఇంటర్‌లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు యూనివర్సిటీ నుంచి ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉన్న కోర్సులను ఆఫర్ చేస్తున్నామన్నారు. యూనివర్సిటీలలో కాంబినేషన్ కోర్సులకు డిమాండ్ ఉందని, ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్‌కు అనుబంధంగా డేటాసైన్స్, ఐటీ, సైబర్‌సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులలో విద్యార్థులు చేరేందుకు ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారని తెలిపారు. బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్సులపైనా ఎక్కువమంది విద్యార్థులు ఆసక్తిని కనబరుస్తున్నారని వెల్లడించారు. ప్రఖ్యాత కంపెనీలు తమ అవసరాలకు అనుగుణమైన కోర్సులను పూర్తిచేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుండడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో చాలా ప్రైవేట్ సంస్థలు వారికి కావలసిన నైపుణ్యాలపై కోర్సులను రూపొందించి, విద్యార్థులకు నేరుగా ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్లాన్ చేస్తున్నాయని పృథ్వీయాదవ్ పేర్కొన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఎస్‌పీఎస్‌యూలో పెయింటింగ్ టెక్నాలజీ కోర్సును పరిచయం చేయబోతున్నట్లు వెల్లడించారు.

వధూవరులను ఆశీర్వదించండి



ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణను మంగళవారం కలిశారు. తన కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించాలని పెండ్లి పత్రికను అందజేస్తూ రాజశేఖర్‌రెడ్డి ఆయనను ఆహ్వానించారు.

వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చండి

- ఇంటికో ఇంకుడుగుంత ఉండాలి
- వరద నీరు నిలిచే ప్రాంతాల్లో ఇంజక్షన్ బోర్‌వెల్స్ వేయాలి
- సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం



మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్, చిత్రంలో మేయర్, కమిషనర్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్ తదితరులు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చేందుకు విస్తృతంగా ఇంకుడు గుంతలను నిర్మించాలని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు. వరద నీరు ఎక్కువగా నిలిచే ప్రాంతాల్లో ఇంజక్షన్ బోర్‌వెల్స్ నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో వరద నీటి నిర్వహణ, వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ ఇంకుడుగుంత ఉండేలా చర్యలు తీసుకోవాలని, వాటి ఆవశ్యకతను ప్రజలకు వివరించాలన్నారు. వర్షపు నీటిని భూగర్భంలో ఇంకేలా చేయడం ద్వారా వేసవిలో ఎద్దడిని నియంత్రించవచ్చన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో నగరంలోని కార్పొరేటర్లందరినీ భాగస్వాములను చేస్తూ ప్రజల్లో అవగాహన పెంచేలా స్పెషల్ డ్రైవ్ చేపడతామని మేయర్ విజయలక్ష్మి మంత్రికి వివరించారు. వర్షపు నీరు వృథాగా పోకుండా అవసరమైన చర్యలను తెలంగాణలోని అన్ని మునిసిపాల్టీలు, కార్పొరేషన్లలో తీసుకుంటున్నట్లు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్ తెలిపారు.

కేంద్ర అభివృద్ధి నమూనాను పునఃపరిశీలించండి

- 'ఆపరేషన్ కగార్'ను తక్షణమే నిలిపివేయాలి : ప్రొఫెసర్ జి.హరగోపాల్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ జి.హరగోపాల్

బర్కత్‌పుర, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): అటవీ, ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడానికి కేంద్ర పాలకులు రూపొందించిన అభివృద్ధి నమూనాను పునఃపరిశీలించాలని ప్రొఫెసర్ జి.హరగోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ప్రతినిధులు ప్రొఫెసర్ లక్ష్మణ్ గడ్డం, విరసం నేతలు పాణి, సాగర్, ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్, నారాయణరావు, టీఆర్‌పీపీ ప్రతినిధి బల్ల రవీంద్రనాథ్, పీడీఎం ప్రతినిధి చంద్రమౌళి, జాన్, ఎం.సుదర్శన్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు కె.గోవర్ధన్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఖనిజ, అటవీ సంపదను పరిరక్షించడానికి రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలన్నారు. కేంద్ర పాలకులు చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుని ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఆదివాసీలను అడవుల నుంచి తరిమివేయడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అబూజ్‌మడ్ తెల్గులి - నెందూరు వద్ద ఈ నెల 4న జరిగిన ఆదివాసీ హత్యాకాండ రాజ్యాంగ మానవ హక్కులకు వ్యతిరేకమని, ఈ ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'ను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసుల హక్కులను కాపాడడానికి పెద్దఎత్తున ఉద్యమం చేపడతామన్నారు.

జాతీయ ఆర్చరీ చాంపియన్ డీపీఎస్



పతకాలతో ఆర్చర్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ ఆర్చరీ చాంపియన్‌షిప్ పోటీల్లో కొల్లూరు ఢిల్లీ పబ్లిక్ స్కూల్(డీపీఎస్) ఓవరాల్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. కొల్లూరు డీపీఎస్‌లో ఆర్చరీ రేంజ్‌లో రెండురోజులుగా జరుగుతున్న ఈ పోటీలు ముగిశాయి. పోటీల్లో 20 రాష్ట్రాలకు చెందిన 146 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్-10, 13, 15, 17 విభాగాల్లో కాంపౌండ్, రికర్వ్ కేటగిరీల్లో కొల్లూరు డీపీఎస్ విద్యార్థులు 8 స్వర్ణాలు, 7 రజతాలు, 7 కాంస్యాలతో సహా మొత్తం 22 పతకాలు సాధించి ఓవరాల్ చాంపియన్‌గా నిలిచారు. కొల్లూరు డీపీఎస్ విద్యాసంస్థల చైర్మన్ భీంసేన్, సెక్రటరీ పవన్, విజేతలకు ట్రోఫీలు, పతకాలు ప్రదానం చేశారు.

'గాంధీ' ఆదాయానికి గండి

- విధుల్లో కొంతమంది సెక్యూరిటీ గార్డులే
- 30 మంది కనిపించకపోయినా వేతనాలు

అడ్డగుట్ట, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): గాంధీ ఆస్పత్రి ఆదాయానికి గండికొడుతున్నారు. ఆస్పత్రి కాంట్రాక్టు దక్కించుకున్న జీడీఎక్స్ సెక్యూరిటీ సంస్థలో మూడు షిఫ్టుల్లో 198 మంది గార్డులు పనిచేయాలి. కానీ కనీసం పదిమంది కూడా విధుల్లో కనిపించడం లేదు. ఏ సెక్యూరిటీ గార్డు ఎక్కడ పనిచేస్తున్నాడన్న సమాచారమూ ఉండదు. ఏ, బీ, సి షిఫ్టుల్లో ఎంతమంది పనిచేస్తున్నారో రిజిస్టర్‌లో రాయడం లేదని, దాదాపు 30 మంది కనిపించకపోయినప్పటికీ పనిచేస్తున్నట్లు రిజిస్టర్‌లో రాసి వేతనాలు తీసుకుంటున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.

మొట్టమొదటిసారి హెల్త్ ఇన్‌స్పెక్టర్‌కు రిజిస్టర్

ప్రతీరోజూ ఆస్పత్రిలో విధుల్లో ఎంతమంది ఉంటున్నారన్న సమాచారం హెల్త్ ఇన్‌స్పెక్టర్‌కు తెలియజేయాలి. మొట్టమొదటిసారి మంగళవారం ఉదయం జీడీఎక్స్ సెక్యూరిటీ సంస్థలో పనిచేస్తున్న వారి వివరాలతో రిజిస్టర్‌ను హెల్త్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌కు అందజేశారు. ప్రతీరోజూ రిజిస్టర్ కావాలని కాంట్రాక్టర్లకు నోటీసు ఇస్తున్నా పట్టించుకోవడం లేదని ఆయన అంటున్నారు.

జీహెచ్‌ఎంసీలో క్యాన్సర్ స్ర్కీనింగ్ పరీక్షలు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీలో ఉచిత క్యాన్సర్ స్ర్కీనింగ్ క్యాంపును కిమ్స్- సన్‌షైన్ ఆస్పత్రి సహకారంతో టీమ్ విమలాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతారెడ్డి క్యాంపును పరిశీలించి పరీక్షలు చేయించుకున్నారు. సంస్థ ఉద్యోగులు, కార్మికుల కోసం క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించి, పరీక్షలు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. సుమారు 250 మంది ఉద్యోగులు, సిబ్బంది పరీక్షలు చేయించుకున్నారు.

కూల్‌గా దోమల నివారణ

- పైలట్ ప్రాజెక్టుగా కూల్ ఫాగింగ్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): దోమల నివారణకు జీహెచ్‌ఎంసీ సరికొత్త పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. దక్షిణ భారతదేశంలోనే తొలిసారి కూల్ ఫాగింగ్ యంత్రాలను పైలట్ ప్రాజెక్టులో భాగంగా నగరంలో వాడాలని అధికారులు నిర్ణయించారు. హాట్ ఫాగింగ్‌తో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో కొత్త విధానం అందుబాటులోకి తీసుకువస్తున్నారు. గుజరాత్‌లో కూల్ ఫాగింగ్‌తో సత్ఫలితాలు వచ్చాయని, అందుకే ఇక్కడా వినియోగిస్తున్నట్లు తెలిపారు. యంత్రాల పనితీరును జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ ఆమ్రపాలి, అదనపు కమిషనర్ ఎస్.పంకజ, చీఫ్ ఎంటమాలజిస్టు డాక్టర్ రాంబాబు మంగళవారం పరిశీలించారు.

సైబర్ నేరగాళ్లు కాజేసిన డబ్బు రికవరీ

- రూ. 21.55 లక్షలు బాధితుల ఖాతాల్లో జమ

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన ఇద్దరు వ్యక్తుల నుంచి సైబర్ నేరగాళ్లు కాజేసిన డబ్బు రూ. 21.55 లక్షలను పోలీసులు రికవరీ చేశారు. సాంకేతిక ఆధారాల ద్వారా సైబర్ నేరస్థులు డబ్బును ఏ ఖాతాలకు మళ్లించారో గుర్తించి ఆ ఖాతాలను ఫ్రీజ్ చేశారు. లీగల్ ప్రొసీడింగ్స్ పూర్తి చేసి నగదును బాధితుల ఖాతాల్లో మంగళవారం జమ చేయించామని డీసీపీ కవిత వెల్లడించారు.

● నగరానికి చెందిన ఓ వృద్ధుడికి సైబర్ నేరగాళ్లు ఇటీవల ఫోన్ చేశారు. మీ ఫోన్ నంబర్ బ్లాక్ చేస్తున్నామని, మీ మీద క్రిమినల్ కేసు నమోదైందని సీబీఐ అధికారుల్లా మాట్లాడి భయపెట్టారు. మనీల్యాండరింగ్‌లో మీ హస్తం ఉందని, బ్యాంకు ఖాతా తనిఖీ చేయాలని బెదిరించి రూ. 8,05,331 కాజేశారు. బాధితుడు వెంటనే సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

● ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని సైబర్ నేరగాళ్లు నగరానికి చెందిన ఓ వ్యక్తి నుంచి రూ.13,50,000 కాజేశారు. బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు ప్రారంభించి సైబర్ నేరగాళ్లు వినియోగించిన ఖాతాలను స్తంభింపజేసి డబ్బును రికవరీ చేశారు.

సొంతిల్లు పోయింది.. శోకమే మిగిలింది

(7వ పేజీ తరువాయి)

ఆ సంఖ్య 288కు చేరింది. రోజు విడిచి రోజు నీళ్లు సరఫరా చేసినా కనీస అవసరాలకు కూడా సరిపోవడం లేదని సొసైటీ అధ్యక్షుడు సయ్యద్ మస్తాన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే, వేసవిలో, పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని నిర్వాసితురాలు హసీనా ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నివందల కుటుంబాలు నివసించే అంతపెద్ద భవనాల్లో అగ్ని ప్రమాదాలను ముందస్తుగా హెచ్చరించే స్మోక్ అలారమ్స్, అగ్నిమాపక నివారణ పరికరాలు లేవు.

'డబుల్' అవస్థలు

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లతో తమ అవస్థలు రెట్టింపు అయ్యాయని షేక్ రఫీమహ్మద్ కుటుంబం చెబుతోంది. కొన్ని ఇళ్లల్లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదు. గదుల్లో సామగ్రి పెట్టడానికి అల్మారాలు లేవు. మేకు కొడితే సిమెంట్ పెచ్చులు ఊడిపోయేంత నాసిరకంగా గోడలు ఉన్నాయని నివాసితులు చెబుతున్నారు.

ఒక్క రూపాయీ ఇవ్వలేదు

మూసీ నిర్వాసితుల్లో ఒక్కో కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, రూ. 25వేలు పరిహారంగా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. సామగ్రిని కూడా ఉచితంగా తరలిస్తామని హామీ ఇచ్చింది. తమకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు తప్ప, పరిహారం అందలేదని బాధితులు వాపోతున్నారు.

విడిపోయిన కుటుంబాలు

శంకర్‌నగర్, మూసానగర్ నిర్వాసితుల్లో ఉమ్మడి కుటుంబాల సంఖ్య ఎక్కువ. కలిసిమెలిసి జీవిస్తున్న వారి జీవితాల్లో మూసీ అభివృద్ధి ప్రాజెక్టు పెద్ద కుదుపు. అది వారి ఉమ్మడి సంస్కృతిని విచ్ఛిన్నం చేసిందనే చెప్పాలి. పెద్దలు, పిల్లలతో కలిపి పదిమందికిపైగా ఉన్న కుటుంబాలకు సైతం ఒక్కటే డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ కేటాయించారు. అందులో అంతమంది నివసించడం కుదరక దాన్ని తల్లిదండ్రులకు వదిలి, పిల్లలు తలో దిక్కుకు వెళ్లారు.

పిల్లలు స్కూల్ మానేసే ప్రమాదం



నేను ఆటో డ్రైవర్‌ను. శంకర్ నగర్ ఖాళీచేసి డబుల్‌బెడ్ రూమ్ ఫ్లాట్‌లోకి వెళ్లాం. ఇక్కడ మాకు అన్నీ కష్టాలే. వండుకోడానికి కూడా బిందెడు నీళ్లలేవు. డ్రైనేజీ పైపు సక్రమంగా లేకపోవడంతో మురుగు వాసన. మా బస్తీ పిల్లలంతా చాదర్‌ఘాట్ చుట్టుపక్కల స్కూళ్లల్లో చదువుతున్నారు. ఇకమీదట వారంతా స్కూల్‌కు ఆటోలో, బస్‌లో వెళ్లాలి. దసరా సెలవుల తర్వాత మూసీ నిర్వాసితుల పిల్లలు చాలామంది చదువు మానేయడం, లేదా సక్రమంగా వెళ్లకపోవచ్చు. ఇలాంటి సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

- మహమ్మద్ ఇక్బాల్, శంకర్‌నగర్

జీవనాధారం కోల్పోయాం



నాకు నలుగురు ఆడపిల్లలు, కొడుకు, కుమార్తెకు పెళ్లయింది. అందరం కలిసే ఉంటాం. నా భర్త అనారోగ్యంతో కొన్నాళ్ల కిందట చనిపోయాడు. శంకర్‌నగర్ నుంచి మమ్మల్ని రెండు రోజుల ముందే ఖాళీ చేయించారు. ఎనిమిదిమందికి ఒకటే ఫ్లాట్ కేటాయించారు. బస్తీలోని వారందరూ మా మూడో అమ్మాయితో దుస్తులు కుట్టించుకునేవారు. జీవనాధారం పోయింది.

- సారాఖాతుమ్, శంకర్ నగర్

కుల దైవానికి మొక్కి.. చోరీల వేటకు

(7వ పేజీ తరువాయి)

ఆధారాలతో రెండు ముఠాలను పట్టుకున్న పోలీసులు మొత్తం ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.11,500, ఆరు కత్తులు, రెండు రాడ్లు, రెండు కట్టర్లు, 4 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు.

విచారణలో ఆసక్తికర విషయాలు

అరెస్ట్ అయిన దొంగల ముఠాను సీసీఎస్ పోలీసులు విచారించగా.. ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. మధ్యప్రదేశ్ రాష్ట్రం థార్ జిల్లా గిరిజన తెగకు చెందిన వీరు చోరీల కోసం బయల్దేరేటప్పుడు అక్కడ కులదైవానికి మొక్కుకొని కత్తులు, రాడ్లు, కట్టర్లతో వెళ్తారు. చోరీలు చేసి సొత్తును ఇండోర్‌లో అమ్మిన తర్వాత గ్రామాలకు వెళ్లి అమ్మవారి వద్ద మొక్కు తీర్చుకుంటారు. తర్వాత ఆ డబ్బుతో జల్సాలు చేస్తూ.. లగ్జరీ జీవితాన్ని అనుభవిస్తున్నట్లు తేలింది. ఇప్పటి వరకు 2 కిలోల బంగారం, 10 కిలోల వెండి, రూ. 8.50 లక్షలు చోరీచేసినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. మొత్తం సొత్తును రికవరీ చేయడానికి ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు క్రైమ్స్ డీసీపీ నరసింహ తెలిపారు.

గుంతలు పూడ్చండి.. చెత్త తొలగించండి

(7వ పేజీ తరువాయి)

వాహనాల్లో తరలించాలన్నారు.

వ్యర్థాల పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ సెంటర్

రహదారుల స్వీపింగ్ నుంచి ఇంటింటి చెత్త సేకరణ, వ్యర్థాలపై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారం వరకు పర్యవేక్షణ కోసం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ) ఏర్పాటు చేయాలని జీహెచ్‌ఎంసీ నిర్ణయించింది. మంగళవారం కమిషనర్ ఆమ్రపాలి పలు సంస్థల ప్రతినిధులతో సమావేశమై సమగ్ర వ్యర్థాల మెరుగైన నిర్వహణకు వినూత్న పరిష్కార మార్గాలు, ఐసీసీసీ నిర్వహణకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. వ్యర్థాల నిర్వహణ, సుస్థిరతకు సంబంధించి 11 కంపెనీల ప్రతినిధులు తమ వద్ద ఉన్న ప్రణాళికలు వివరించారు. సమావేశంలో అదనపు కమిషనర్లు రఘుప్రసాద్, స్నేహ శబరీష్, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.